# ది హీరో

మద్రాస్‌లో అశోక్‌నగర్‌లోని ఓ కంపెనీ ఆఫీసులో కథ మీద కూర్చున్నారు రచయిత, దర్శకుడు, నిర్మాత, సంభాషణ రచయిత.

సినిమాకి తొలిసారిగా సంభాషణలు వ్రాస్తున్న మాటల రచయిత ఓ దృశ్యంగూర్చి తన అభిప్రాయం చెప్పాడు.

"హీరో పొలం గట్టుమీద వెళుతుంటే, కర్రలతో తనని కొట్టటానికి వచ్చిన పదిమందిని ఎదిరించి పోట్లాడలేడు ఆ పదిమందీ హీరోచేత తన్నులు తిని పారిపోవటం యింకా హాస్యాస్పదం. హీరో పోరాటం తన వృత్తిగా తీసుకున్న వ్యక్తిత్వమెందుకో! సామాన్యమైన రైతు"

"నోనో ఆ పదిమందీ విలన్‌నికాదు కొట్టేది హీరోని హీరో ఆ పదిమందినీ ఓడించటం రెటే హీరో ఇమేజ్ ఆ మొదటి సీన్‌లోనే ఎష్టాబ్లిష్ అవుతుంది" చెప్పాడు దర్శకుడు.

"ఏకంగా ఓ పదిమందిని, అందులో కర్రలతో వచ్చినవాళ్ళని ఎదుర్కొనగలడా? ఆ మధ్య పదిమంది దొంగలు నలుగురు మొగోళ్ళు ఉన్న ఇంటిలోకి జొరబడి ఇళ్ళంతా దోచుకువెళ్ళారు. అక్కడ నలుగురు ఏమి చేయలేకపోయారు. దిన పత్రికలో చదివాను"

"వాళ్ళలో మన హీరో లేకపోబట్టి అలా జరిగింది." నవ్వాడు నిర్మాత. తర్వాత అన్నాడు. "మీ కెందుకు మేము చెప్పినట్లు చేయండి సీను పండుతోంది"

"మన హీరో పారిపోయినట్లుగా చూపించి మరో పదిమందితో తిరిగివచ్చి...."

"ఛీఛీ. పారిపోవటమా?" అన్నాడు చిత్రకధా రచయిత.

చిత్రం స్క్రిప్టువర్కు మొత్తంమీద పూర్తయింది షూటింగురోజు చూసాడు. సంభాషణల రచయిత ఆ హీరోని ఆరోజు కేవలం క్లోజప్ షాట్స్ మాత్రమే చిత్రీకరిస్తున్నారు.

"ఏంసార్! ఆ కట్టేమిటి?" అడిగాడు ప్రొడక్షను మేనేజరు హీరో కుడిచేతి మణికట్టుకున్న బేండేజ్‌ని చూసి.

"మొన్న నెల్లూరుదగ్గర అవుట్‌డోరు ముగించుకుని కారులో వస్తుంటే, దారిలో లారీ అడ్డుపెట్టి ఆరుగురు దొంగలు మమ్మల్ని చుట్టుముట్టారు. చాలా అదృష్టం సమయానికి వెలకాల ఆర్టీసీబస్ రావటంవల్ల మా ప్రాణాలు దక్కాయి" చెప్పాడు హీరో చిరునవ్వుతో.

సంభాషణల రచయిత, నిర్మాత, దర్శకులకేసి చూశాడు. వచ్చే నవ్వుని దాచుకునే ప్రయత్నం ఏమాత్రం చేయకుండా

## ఆహ్వానం!

హాలీవుడ్‌నుంచి తెలుగు సినిమా ఇండస్ట్రీలో పనిచేసే కొందరు కథారచయితలకీ, రచయితలకీ, నిర్మాతలకీ ఆహ్వానం రావటం చాలామందిని ఆశ్చర్యపరచింది.

తెలుగు ఉగాది అమెరికాలోని ఆంధ్రులమధ్య జరుపుకోవలసిందిగా కోరుతూ నలుగురు నిర్మాతలని, నలుగురు కథారచయితలని, నలుగురు దర్శకులని హాలీవుడ్‌లోని అమెరికన్ మోషన్ పిక్చర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆ పన్నెండుమందికి ఉత్తరాలు రాసాడు వాళ్ళ రాకపోకల ఖర్చులు అమెరికాలో అయే ఖర్చులు అన్నీ తమ అసోషియేషన్ భరిస్తుందని రాసారు.

మద్రాసులో ఇది గొప్ప సంచలనాన్ని కలిగించింది. అధికంగా సినిమాలు తీసే దేశాలలో ప్రపంచంలో ఇండియాకి ఒక విశిష్ట స్థానము వుంది కాబట్టి ఆ గౌరవంతో పిలిచి వుంటారని, తెలుగులో సినిమాల